"మగవాడు మంచివాడయితే ఆడదానికంతా మంచే" అని సామెత, ఆ సామెతలో చాలా వాస్తవముందేమో!

# మధ్యాహ్నం- పగటికి విరామ సమయం. మనుషులు అలుపు తీర్చుకునే వేళ.

# పశుపక్ష్యాదులే కాదు ప్రకృతి కూడా సేదతీరే వేళ.

ఆ సమయంలో జయసుధ వంటగదిలో వుంది. సాయంత్రానికి టిఫిన్ యేర్పాట్లు చేస్తోంది.

ఆడబిడ్డ 'రమాప్రభ'కు గారెలు తినాలనిపించింది. కాస్త కూర్చుని పుస్తకం తీసుకుందోలేదో "ఓ సుధా!" అంటూ – గావుకేక పెట్టి 'సాయంకాలం గారెలు చేయాలట! అమ్మ చెప్పింది!" వుయ్యాల బల్లపై వూగుతూ నవల చదువుకుంటూ చెప్పింది.

హాలులో వాకిటికెదురుగా పరుపేసుకుని పడుకున్న అత్తగారు సూర్యకాంతం "నామీద చెప్పటం దేనికి? నీకు కావాలంటే మహారాణిలా చెప్పి చేయించుకో- భయమా?" అంది.

అలంముక్కకి చెక్కు తీస్తూ సుధ పనిపిల్ల తొందరగా వస్తుందో లేదో! లేకపోతే రుబ్బడం కూడ తన వంతవుతుందని తలచింది.

నవల చదువుతున్న రమాప్రభ నవ్వుతూ "అమ్మా! నాకు పెళ్ళెప్పుడు చేస్తావ్?" అంది.

సూర్యకాంతం బిత్తరపోయి నోరు తెరిచింది 'పెదపకాలం పిదప బుద్ధులు' అన్నట్లుగా చూస్తూ.

"అవేం మాటలు! చిన్నపిల్లవి. అప్పుడే పెళ్ళి కావలసి వచ్చిందా?"

"మరీ బోర్‌గా వుంది. ప్రక్కింటి 'సుజాత' అత్తింటినుంచి వచ్చింది. పెళ్ళయితే అలా తిరిగిరావచ్చు."

వారి మాటల్లోనే సుజాత వచ్చింది.

"రా సుజాతా! రా, రా" రమ పిలిచింది. సుజాతవచ్చి రమాప్రభ ప్రక్కన కూర్చుని, కాళ్ళతో వుయ్యాల వూపసాగింది.

సూర్యకాంతం లేచి కూర్చుని సుజాతను ఎగాదిగా చూస్తూ, "కొబ్బరి బోండాంలా వుండేదానివి. అలా చిక్కిపోయావేం! విశేషమా?" అంది.

అదొక్కటే తక్కువ అన్నట్టుగ నిట్టూర్చి "వున్నది అత్తగారింట్లో. చిక్కిపోక లావు అవుతానా?" అంది.

"మీ అత్త నిన్ను సరిగ్గా చూడదా! అత్తపోరు వున్నదన్నమాట" రమాప్రభ అడిగింది కుతూహలంగా.

"మీ ఆయన అయినా సరిగ్గా వుంటున్నాడా?" ఆరాలు తీయసాగింది సూర్యకాంతం.

"ఆయన అమ్మగారికి వంత పాడుతాడు...."

"నీకేం తక్కువని? బి. ఎ. చదివావు. ఉద్యోగం వద్దంటేనే మానేశావు. కట్నం కానుకలు తక్కువ చేయలేదుగా మీవాళ్ళు?"

"ఉన్నది ఇద్దరమ్మాయిలు, మాకున్నది వారికే ఇస్తామని అన్నారట. అందుకని ఇప్పుడు ఇలు ఇవ్వమంటున్నారు పిన్నీ."

"ఎమిటీ? ఇప్పుడే ఇల్లు కాస్తా యిస్తే మీ అమ్మా నాన్న ఎక్కడ వుంటారట! ముసలివాళ్ళను ఎవరు చూస్తారట?"

"ఏ చెట్టుక్రింద వుంటారో మరే సత్రంలో వుంటారో మాకెందుకు? వాళ్ళు చచ్చేదాక కాచుకుని వుండాలా! అని సాధింపు. ఆ బాధ పడలేకుండ వున్నాను."


"ఇంకా యేమంటారేంటి!" కుతూహలంగా అడిగింది రమ.

"ఒకటా రెండా చెప్పడానికి! ఏరోజు యేమి వస్తుందో చెప్పలేం. ఇంటికి వస్తుంటే దొంగతనంగ వారి వస్తువులు ఏం పెట్టుకున్నానోనని నా సూట్‌కేస్ సోదా చేశారు" చెప్తుంటే దుఃఖం వచ్చింది సుజాతకు.

"చదువుకున్నదానివి. అలా అవమానిస్తుంటే ఎలా వూరుకున్నావు, నేనైతే అక్కడే ఆ పెట్టె తీసుకుని తలమీద మొత్తేదాన్ని. ముక్కు పగిలేలాగ కరాటే దెబ్బ ఇచ్చేదాన్ని?"

"ఏమిటీ? కరాటే నేర్చుకుంటు న్నావా?"

"ఇంకా లేదు. నేర్చుకుంటానే అన్నా అంటె మా సూర్యకాంతం పంపటంలేదు. నేను కరాటే నేర్చుకున్నాకే పెళ్ళి చేసు




కుంటా! అత్త కొకటి, ఆడబిడ్డ కొకటి అడక్కుండానే ఇస్తా! హ.... హ...." అంటూ చేతులు తిప్పుతూ లేచి వంటగది వైపు వెళ్ళింది రమాప్రభ. సుజాత నవ్వింది. సూర్యకాంతం నుదురు కొట్టుకుంది."పెళ్ళికాక ముందే ఈమాటలన్నీ- తర్వాత నోరు పడిపోతుంది ఎంతటి వారికైనా!" సుజాత అంది.

"రుబ్బటం అయిందా! రుబ్బినంత వరకు చాలు, అవి వెయ్యి నా ఫ్రెండు వచ్చింది" జయసుధకు హుకుం జారీ

# మంచిమొగుడు

చిట్టారెడ్డి సూర్యకుమారి




చేసి, ఆలస్యం అయిందంటే గుద్దుతాను, జా గతి- అన్నట్లుగా చేతులతో చూపించింది రమాప్రభ.

శోభన్ ముందుగా ఆఫీసు నుంచి వచ్చాడు వాకిటి కెదురుగ అమ్మ కూర్చుని వుంది. హాలులో ఎవ్వరో ఆడవాళ్ళు వున్నారు. వెనుక నుంచి తన గదిలోకి వెళ్ళవచ్చు- ప్రక్క వాకిలినుంచి వెళ్ళాడు.

వంటగది దగ్గర దృశ్యాన్ని చూసి టక్కుమని ఆగిపోయాడు శోభన్.

జయసుధ మోకాళ్ళవరకు కుచ్చెళ్ళు ఎత్తిపెట్టుకుని, చిన్న స్టూలుమీద కూర్చుని పిండి రుబ్బుతూంది. నుదుట పట్టిన చెమటకు ముంగురులు అతుక్కుపోయాయి.

## తెలుగు పుస్తకాలు

| | |
|---|---|
| 150 కుటీర పరిశ్రమలు | రు. 10-00 |
| అతివినోద హాస్యకథలు | రు. 10-00 |
| కామసూత్రాలు | రు. 10-00 |
| దాంపత్య రహస్యాలు | రు. 10-00 |
| గర్భం-గర్భనిరోధం (బొమ్మలతో) | రు. 10-00 |
| ఇంగ్లీషు వైద్యం అన్ని రోగాలకి | రు. 25-00 |

4 పుస్తకములకు పోస్టేజి ఉచితం.

**ఉషా బుక్ సెంటర్,**

గాంధీనగరం, తాడేపల్లిగూడెం (A. P.)

## పోస్టల్ కోచింగ్ ద్వారా ఉత్తీర్ణులు కండి

1978 లో 8 వ తరగతి పాసైనవారు 1981 లో ఇంటర్‌కు అర్హులు. 1977 లో S.S.C. లేక 1978 లో ఇంటర్ పాసైన బి. ఏ/బి. కాం. (ఫైనల్) 1981 కి అర్హులు. బి. ఎ/బి. కాం. ఎం. ఎ/ఎం. కాం. (ఫైనల్)కు పట్టభద్రులు బి.యిడికి అర్హులు. ప్రాస్పెక్టస్‌కై రు. 5/-లు ఎం. ఓ. చేయండి.

**ఉషా ఈవెనింగ్ కాలేజి**

(రిజిష్టర్డు)

1-7-378, బాకారం రోడ్, హైదరాబాద్-48,

H. O : టి. నగర్, మద్రాసు-17.

వార్తలకు, వ్యాఖ్యలకు

**"ఆంధ్ర జ్యోతి"**

దిన పత్రికనే చదవండి.

డా॥ పి. వి. కె. రావ్, B. A.,

వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయ నవసరంలేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనములకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700, 1010.

SUVARNA


పిండి ముఖానికి, తలకి, చేతులకు అంటుకుని వుండ. చేతులు నొప్పి పుట్టాయేమో మార్చుకుంది.

లోపల వాళ్ళు తింటూ చేస్తున్న శబ్దాలు అక్కడిదాకా వస్తున్నాయి.

ఇక్కడ తన ప్రియమైన చక్కని భార్య-పోస్టు గ్రాడుయేట్-పుట్టింట్లో ఎంత గారాబంగా, సుకుమారంగా పెరిగిందో తెలుసు. తన సుధను అలా చూస్తుంటే గుండె బాధగా కొట్టుకోసాగింది.

అలవాటు లేనిపనికి వీపు నొప్పిగా వుంది. త్వరగా అయిపోతే వాళ్ళకి కాఫీలు యిచ్చి మళ్ళీ కాఫీపొడి ఫిల్టర్ కివేయాలి- శోభన్‌కి ఫ్రెష్‌గా యివ్వవచ్చు- అని తలచింది. భర్త జ్ఞాపకం హాయిగావుంది.

వారి ప్రేమ తనకు వుండాలేగాని ఈ పిండి రుబ్బటం ఓ లెక్కా ?! ఆ ప్రేమ శక్తినేకాదు యెంతో వోర్పును యిసుంది- బ్రతుకుమీద ఆశను కలిగిసుంది. భర్త ప్రేమానురాగాలు లేకుంటే ఒక్క క్షణం ఈ యింట్లో వుండగలిగేదికాదు. సుజాత లాగ పుట్టింటికి పారిపోయేది... పనిలో అలా కళ్ళెత్తి చూసింది. అక్కడ ప్రత్యక్షమైనట్లు నిలుచున్న శోభన్‌నుచూసి జయసుధ కళ్ళు సంతోషంతో తళుక్కుమన్నాయి.

ఆ సంతోషం గుర్తించిన శోభన్‌కి కన్నీళ్ళు ఉబికి వచ్చాయి. గబగబ అడుగులు వేస్తూ లోపలికి వెళ్ళిపోయాడు.

హాలులో రమాప్రభ నవ్వు- సుజాత మాటలు వినిపిసున్నాయి.

సుజాత అంటూంది "రమా ! నీవు అప్పుడే పెళ్ళి చేసుకోకు. హాయిగా తింటూ వుయ్యాల వూగుతూ నవల్సు చదువుకుంటూ సుఖంగా వుండు. ఇంతకంటే స్వర్గం మరెక్కడా లేదు అత్తగారిల్లు ఓ నరకం. మొగుడు యముడు. మావారు ఆఫీసు నుంచి వస్తున్నారంటే గుండె దడదడ లాడుతుంది. ఎక్కడికైన పారిపోవాలని పిసుంటుంది."

"పాపం! ఎంత బాధ పడుతున్నావో" సానుభూతి చూపించింది సూర్యకాంతం.

"ఆ రాక్షసుల దగ్గరకు పోవటం ఎందుకు ? మళ్ళీ నీ వుద్యోగంలో చేరిపోయి ఇక్కడే వుండిపోరాదా."

"ఇష్టంవున్నా లేకపోయినా పోక తప్పదు పుట్టింట్లో నేను ఎక్కడ సుఖపడిపోతానోనని వారం రోజుల్లో మా వాళ్ళు వస్తారు పిలుచుకుపోటానికి...."

గదిలో పడుకున్న శోభన్ అసహనంగా అటు ఇటు కదిలాడు.

"మై గాడ్ ! ఇక్కడ సుధ కూడ అలాగే బాధ పడుతోందా! ఇదొక నరకంగా భావిస్తూ తననో రాక్షసుడిగా తలుస్తూ. తనను చూస్తే గుండె భయంతో దడదడలాడుతుందా?

సుధ వాళ్ళింటికి వెళితే వుండలేక వెంటనే పిలుచుకు వచ్చాడు. తనను అలాగ అనుకుంటే తను భరించగలడా?

ఇన్నాళ్ళు సుధ సుఖ సంతోషాలతో తులతూగుతోందని అనుకున్నాడు. సుధ ఉద్యోగం చేస్తానంటే ఆ తలంపె భరించలేక వదన్నాడు. సుధ ప్రేమానురాగలే కాదు ఆమె సమయమంతా తనకే కావాలన్నాడు. ఇది తన స్వార్థమే అయినా సుధకిసంతోషం ఇస్తుందని అనుకున్నాడు.

సుధ ఎంత సుఖపడుతోందో కళ్ళారా చూశాడు. అమ్మ-చెలి ఎలా చూసున్నారో తెలుసుకున్నాడు. వాళ్ళు తనవాళ్ళే అయినా అసహ్యమేస్తూంది. శోభన్ నుదుటిపై చెయ్యి పెట్టుకుని కళ్ళు మూసుకున్నాడు.

జయసుధ మెత్తగా వచ్చి ప్రక్కన కూర్చుని కళ్ళకి అడ్డుగా పెట్టుకున్న చేతిని తొలగించింది.

శోభన్ కళ్ళు ఎర్రగా వున్నాయి

"అలా వున్నారేం ? వొంట్లో నలతగా వుందా ?" నుదురు చెంపలు తడిమి చూసుంటే ఆ చేయి పట్టుకుని తదేకంగా చూసి ముద్దు పెటుకున్నాడు.

సుధ ముఖంలో అలసట కనుపిసున్నా పౌడర్ అద్దిన ముఖం పరిమళంతో తాజాగా వుంది.

శోభన్ నుదుటి మీద పడిన జుట్టు సవరిస్తూ "టిఫిన్ - తీసుకురానా అంది.

"నాకేం వద్దు. ముందు పెట్టె సర్దుకో మీ ఇంటికి వెళ్దాం."

నేరుగ భర్త కళ్ళల్లోకి చూసింది ఇద్దరి చూపులు అనురాగంతో పెనవేసుకుపోయాయి.

"సెలవు లేదన్నారు !"

"నిన్ను వదలి వచ్చేస్తా."

"నేనేం తప్పుచేశాను! నాకెందుకీ శిక్ష?" భర్త ఛాతీపై వాలుగుతూ అంది.

సుధ తలను హృదయానికి హత్తుకుంటూ "నన్ను నేను శిక్షించుకుందామని సుధా! నా ప్రాణమా! నివు లేకుండా నేను వుండలేను. నీవు పూరిగా నన్ను పాడు చేశావు. నా సిస్టమ్‌లో కలిసిపోయావు. నిన్ను వేరుగా తలచటంలేదు. కాని నీకు ఇక్కడ సుఖంగా లేదు నీవు బాధపడుతూ నన్ను అసహ్యించుకుంటే నేను భరింతలేను...."

"నేను సుఖంగా లేనని ఎవరన్నారు ఈరోజు సనిపిల రాసేను .."

"ఇన్నిరోజులు నీవు నాకు ఒక్కమాట కూడ చెప్పలేదు. అమ్మ నిన్ను బాగా

## ఆంధ్రజ్యోతి

సచిత్ర వార పత్రిక

# 1981 రౌద్రి సంక్రాంతి కథల పోటీ

## రూ. 3000/- బహుమతులు

రౌద్రి 1981సంక్రాంతి సందర్భంగా, ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక కథల పోటీ నిర్వహిస్తోందని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. రచయితలూ, రచయిత్రులూ సంక్రాంతి కథల పోటీలో పాల్గొని మాతో సహకరించవలసినదిగా కోరుతున్నాము.

**మొదటి బహుమతి రు. 1,500/-**
**రెండవ బహుమతి రు. 1,000/-**
**మూడవ బహుమతి రు. 500/-**

**కథల పోటీలో పాల్గొనువారు పాటించవలసిన నిబంధనలు :**

1. కథ తెలుగు జీవితానికి సంబంధించినదై వుండాలి. అనువాదాలు, అనుసరణలు స్వీకరింపబడవు.
2. 10. 12 అర ఠావులకు మించిన పెద్ద కథలు స్వీకరింపబడవు.
3. కథ తమ స్వీయ రచన అనీ, అముద్రితమనీ వ్రాతపూర్వకమైన హామీతో సంతకం చేసి కథతోపాటు పంపాలి.
4. కలం పేరు కాక, అసలు పేరు, పూర్తి చిరునామా యివ్వాలి.
5. పోటీకి పంపిన కథలు తిప్పి పంపబడవు. సాంపులు అంటించిన కవరు కథతోపాటు పంపనవసరం లేదు.
6. "ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక, 1981 రౌద్రి సంక్రాంతి కథల పోటీకి" అని కవరుమీద స్పష్టంగా వ్రాయాలి. పోటీలో బహుమతికి యోగ్యమైనవిగా కథలను ఎన్నుకునే విషయంలో ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక సంపాదకవర్గం నిర్ణయమే తుది తీర్పు. ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.
7. బహుమతి పొందిన కథలూ, వాటి వివరాలు సంక్రాంతి సంచికలో ప్రకటిస్తాము. బహుమతికి ఎన్నుకున్న కథలేగాక ప్రచురణకు యోగ్యమైనవని భావించిన కథలు కూడా ఎన్నుకుని వీలువెంబడిని ప్రచురిస్తాము.

**కథలు చేరవలసిన ఆఖరు తేదీ : *30*, నవంబరు 1980**

ఎడిటర్,
ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక,
పోస్టు బాక్సు నెం. 712,
విజయవాడ_520 010కి పంపాలి.

— ఎడిటర్

చూసుకోవటంలేదు కదూ ? రమ తన పిచ్చి చేష్టలతో, మాటలతో నిన్ను విసిగిస్తుంటే వూరుకున్నావుకదూ? ఎందుకు ? నాకోసమే కదూ? అది పతివ్రతాలక్షణమనుకున్నావా- కాదు మూర్ఖత్వం సుధా ! రమకి పెళ్ళిచేసి అత్తవారింటికి పంపినప్పుడు తన కూతురికి అక్కడ ఎలా జరగాలని తలుస్తుందో అలాగే తన కోడలిని చూసుకోవాలని అమ్మకి చెబుతాను. కనీసపు మానవత్వం మరచినవారికి తమ ధర్మాన్ని జ్ఞాపకం చేయడంలో తప్పులేదు. కన్న తల్లే కావచ్చు. ఇంతవరకు జరిగిన పొరపాట్లను క్షమిస్తావా ?"

భర్త అధరాలను చుంబించి "క్షమించాను. ఇక లేవండి !" అంటూ చెయ్యి పట్టుకుని లేవతీసింది.

* * *

ఆ రోజు ఇంటికి వచ్చిన శోభన్ తల్లి ఏడుపు విని ఏమిటి ? ఏమైందీ ? అన్నట్లుగ ఎదురొచ్చిన సుధ వైపు చూశాడు.

ఆ రోజు ఆఫీసుకు వెళ్ళేముందు తల్లి దగ్గరకు వెళ్ళాడు. కోడలు శత్రువుకాదు. పరాయిదికాదు. కొడుకు అర్ధాంగి. ఆమెకు ఏ బాధ కలిగినా అది కొడుక్కి తగులుతుందని ప్రతి తల్లీ గ్రహించాలి- అని సూటిగా చెప్పాడు. కూతురిని చూసుకున్నట్లే కోడలినీ చూసుకుంటే సమస్యలే లేకుండా (కొడుకు యిద్దరిమధ్య నలిగిపోకుండ) ఆ సంసారం సుఖమవుతుంది అని చెప్పాడు. దానిమీద ఏమీ రాద్ధాంతం కాలేదుకదా అనుకుంటూ చూశాడు.

"అత్తగారి 'పన్ను' వూడిపోయింది. అప్పటినుంచి దొర్లి దొర్లి యేడుస్తోంది" మెల్లిగా చెప్పింది. నేరుగ తల్లి దగ్గరకు వెళ్ళాడు. తల్లి పన్ను వూడిపోయినందుకు సానుభూతి చూపించాడు. వోదార్చాడు. "పన్ను పోతేపోయింది. కొత్త పన్ను వేయించుకోవచ్చు." అని ధైర్యం చెప్పాడు. కాని ఆమె ఏడుపు మానలేదు.

"సరే బయలుదేరు- పంటి డాక్టరు దగ్గరకి వెడదాం" అని చెప్పి డాక్టరు దగ్గరకు బయలుదేరతీశాడు.

రమాప్రభ కాలేజినుంచి ఇంకా రాలేదు. దీపాలు వెలిగించేవేళ అయింది.

రమ కాలేజినుంచి మధ్యాహ్నం క్లాసులు ఎగగొట్టి ఏ మాట్నీకి వెళ్ళిందో అని సుధ అనుకుంటూ ప్రహరీ గేటు దగ్గరకు వచ్చి నిలుచుంది.

కొత్తగా కట్టిన ఆ కాలనీలో ఇళ్ళు విశాలంగా ఇంటికి ఇంటికి దూరంగా వుంటాయి. ముందు ముంగిట వెనుక పెరడులో మొక్కలు పెంచుకునే స్థలం

వుండ. వూరికి, బజారుకు దూరమే అయినా ప్రశాంతంగా వుంటుంది. ఇంకా కొన్ని ఇళ్ళ స్థలాలు ఖాళీగా వున్నాయి. మెయిన్ రోడ్డు నుంచి ఇంటికి కొంత దూరం వుంటుంది- జనం ఎక్కువగా వుండరు.

ఆ సమయంలో ఒక పిల్లాడు పరుగున వచ్చి "మీ రమాప్రభను ఎవరో అబ్బాయిలు అల్లరి చేస్తున్నారు" అని రొప్పుతూ చెప్పాడు.

వింటూనే పరుగెత్తిపోయింది సుధ.

రమ రిక్షాలో వుంది. రిక్షాని అటు ఇటు పట్టుకుని ఇద్దరబ్బాయిలు సైకిళ్ళ మీద వున్నారు. మరో అబ్బాయి రమతోపాటు రిక్షాలో కూర్చున్నాడు. రిక్షావాడు మౌనంగా నిలుచున్నాడు. రిక్షాలో కూర్చున్నవాడు ఏం అల్లరి పెడుతున్నాడో గాని రమ ఏడుస్తూ తిడుతూంటే వెకిలిగా నవ్వుతున్నాడు. ఒకడు సైకిలు దిగి వాడూ రిక్షా ఎక్కే ప్రయత్నంలో వున్నట్టున్నాడు.

జయసుధకు రక్తం వుడికిపోయింది. వూపునపోయి సైకిలుపైన వున్నవాడ్ని ముందులాగిపడేసింది. వాడికేమైందో అనుకుంటూ సైకిలు యెక్కబోతున్న వాడి కడుపుమీద యెగిరితన్నింది. "అమ్మో!" అంటూ వాడు కడుపు పట్టుకుని వంగిపోయాడు. రిక్షాలో కూర్చున్న వాడిపైపు మెరుపులా దూకి ముక్కుమీద ఒక షాట్ యిచ్చింది. వాడు తేరుకోకముందే జుట్టు పట్టుకుని క్రింది కీడ్చింది. వాడ్ని ఎలా పట్టుకుందో, ఎలా క్రిందపడేసిందో అంతా క్షణాలో జరిగిపోయింది.

"వదినా! సుధా!" అంటూ రమాప్రభ క్రిందికి దూకింది. మెత్తగా వుండే సుధ! చెప్పినపని నోరెత్తక చేసుకుపోయే సుధ ఈ రౌడీలను కొటిందా! తనను రక్షించింది. మాన ప్రాణాలను కాపాడింది. అవమానంనుంచి తప్పించింది. వదిన సమయానికి రాకుంటే? భయంతోపాటు కసి. కోపం ముప్పిరిగొనగా క్రిందపడిన వాళ్ళ మీద వూసింది, ముఖంపై తన్న సాగింది




అన్ని ముఖ్య కేంద్రములలో డీలర్లు కలరు.

SAVITA

# రక్తం బావి

పుట్టిన మరుక్షణమే లేమి తలుపులు తట్టినవాణ్ణి
నాకెందుకు స్వామీ! ఈ రాళ్ళేస్తే పగిలే గాజు మేడలు?
కాగితాల్లో తప్ప కంటికగుపించని గాలి మేడలు–
ఎవరు కట్టించారు మా గుడిసె చుట్టూ ఈ కులగోత్రాల గోడలు?

ఎవరయ్యా మా గోడు పట్టించుకునే రాజులు
సూర్యుడో చంద్రుడో ఎలాగోలాగు సందు చేసుకుని ఇళ్ళల్లో దూరి
పగలనక రాత్రనక మమ్మల్ని పరామర్శించి పోతారు తప్ప
భూమ్మీది దేవుళ్ళెరీ? (కావ్యార్థంలో బ్రాహ్మలు కాదులెండి)
నందిని పందిని చేసే నాయకులకూ వినాయకులకూ
బొజ్జలు నింపుకోడమే సామాన్య ధర్మమైనప్పుడు
ఇంకెవరయ్యా మమ్మల్ని పట్టించుకునే నాథులు?

మూడో నాలుగో మొదట్లో వుండే వర్ణాలు
(కవులు మార్చే అక్షరాలూ కాదు; నాయకులు మార్చే రంగులూ కాదు)
శతసహస్ర సంఖ్యలో కులాలై కూచున్న తర్వాత
ఎవరయ్యా ఈ మిట్టపల్లాలు మాయంచేసే మాంత్రికులు?

ఊళ్ళోని ప్రజలందరికీ ఉచితంగా వాగ్దానాలు పంచుతున్న
ప్రభువుల్ని ప్రాధేయ పడుతున్నాను:
అయ్యా! మా ఊళ్ళో ఒక నీళ్ళూరని మంచినీటి బావి తవ్వించండి
కుల మతాల కలహాల్లో చిందిపడే మనిషి రక్తం బిందువుల్ని
మావి మేము భద్రపరచుకుంటాం.

—కుందుర్తి

అంతలో జనం గుమిగూడుతుండగా సుధ రమచెయ్యి పట్టుకుని వచ్చేసింది.

ఇంట్లోకి రాగానే రమాప్రభ సుధ కాళ్ళను చుట్టేసింది.

"నన్ను క్షమించు వదినా! పిచ్చిగా వెకిలిగా నిన్ను ఎన్నో అని బాధించాను ఇంత గొప్పదానివి కనుకనే అల్పురాలిపై చెయ్యి చేసుకోలేదు" ఏడ్చింది.

అప్పుడే వచ్చిన సూర్యకాంతం "ఏమైంది తల్లీ–దానికాళ్ళు పట్టుకున్నావ్!" అంటూ ముందుకు వచ్చింది.

రమాప్రభ ఏడుస్తూనే జరిగింది చెప్పింది.

వాకిలికి అవతల వున్న శోభన్ అంతా వింటున్నాడని జయసుధ చూసి మెల్లిగ తన గదిలోకి వచ్చేసింది.

శోభన్ మెల్లిమెల్లిగా మెత్త మెతగ రమాప్రభని చీవాటు పెట్టాడు.

"ఒంటరిగా మాట్నీలకు పోకూడదు. కాలం బాగలేనప్పుడు మన జాగ్రత్తలో మనం వుండాలి. రౌడీలకు అవకాశం ఇవ్వకూడదు" అని చెప్పి, భయపడుతున్నట్లు తల వంచుకుని కూర్చున్న జయసుధ దగ్గరకు వచ్చాడు. అనురాగంతో చుబుకం పట్టి పైకెత్తి "ఏం బెట్టూ! ఇంకా ఏమేమి విద్యలు వచ్చునో చెపుతావా? ఇంత చిన్న చేతుల్లో అంత శక్తి దాగి వుందా" సంభ్రమంగా ఏర అడుగుతుంటె జయసుధ ఆశ్చర్యపోయింది.

కళ్ళు విప్పార్చి చూస్తున్న సుధను ముద్దు పెట్టుకున్నాడు

"మీకు కోపం రాలేదా" అని అడిగింది.

"ఎందుకు, రౌడీలకుబుద్ధిచెప్పినందుకా? నీవు తెలివిగలదానివి. పోస్టు గ్రాడ్యుయేట్‌వని కోపం తెచ్చుకోనా? నీ రెండు చేతులా ప్రేమానురాగాలు అందిస్తున్నావనా? అత్త, ఆడబిడ్డల బలహీనతలు అర్థం చేసుకుని, అవి కలకాలం కాపురంలో వుండవని తెలుసుకుని నా ఇంటిని శాంతిమయం చేసినందుకా! దేనికని కోపం తెచ్చుకోనూ?

సుధా! నీవు నా జయసుధవు. నీలాటి వనిత నాకు అర్ధాంగి అయినందుకు భుజాలపై ఎక్కించుకుని ఊరేగాలన్నంతగ సంబరపడుతున్నాను" అంటూ అమాంతంగ ఎత్తుకున్నాడు.

"మై గాడ్ .... సుధా! ఈ అనుభూతి, అనుభవం నాకెంతఆనందంగా, తృప్తిగా, గర్వంగా వుందో తెలుసా?.... నీలాంటి స్త్రీని.... భరిస్తున్నాను ...."

భర్త కొంటె మాటలకు సిగ్గుతో గట్టిగా కళ్ళు మూసుకుంది.

ఆరాత్రి జయసుధకు అక్క జయప్రద గురుకు వచ్చింది. అక్క నేర్చినవన్నీ తనూ నేర్చుకుంది. అక్కతో ప్రతిదానిలో పోటీపడినా అక్కలాగ రచనలు చేయలేక పోయింది అక్క రచయిత్రికూడ.

అలాటి అక్కను– చిన్ననాటినుంచి కలసి మెలసి తిరిగి, ప్రేమించిన బావ చివరికి పెళ్ళి చేసుకోలేకపోయాడు.

తన తెలివి తేటలే బావనుంచి దూరం చేశాయని యెంతగానో యేడ్చింది.

ఆ రోజునుంచి యేమీతెలియని అమాయకు రాలిలా వుండటానికి ప్రయత్నించేది.

కాని యెప్పుడో వొకప్పుడు బయట పడుతూంటె ఆశ్చర్యంగా శోభన్ ఆనందించేవాడు.

తనను భరించగలిగిన భర్త దొరికినందుకు కాదు.... ఆఫీసర్– వివేకవంతుడు.... ధనవంతుడూ అని కాదుగాని.... భార్య స్థానం భార్య కిచ్చి గౌరవించి, ప్రేమించిన భర్త దొరికినందుకు భగవంతునికి నమస్కరించింది.

శోభన్‌కు హృదయాంజలు అర్పిస్తూ తన శోభన్ పురుషుడుకాడు. మహా పురుషుడు– అని తలుస్తూ అతని కౌగిలిలో కరిగిపోయి అతనిలో లీనమైపోయింది జయసుధ. ★